# బాప్తిస్మం పునరావలోకనం

యోహాను పాపక్షమాపణ నిమిత్తము (మార్కు 1:4; లూకా 3:3) మారుమనస్సు విషయమైన బాప్తిస్మమును (మత్తయి 3:2) ప్రకటించుతూ వచ్చాడు. అతని శిష్యులు నమ్మినట్టుగాని లేక మారుమనస్సు పొందినట్టుగాని సువార్త రచనలు తెలుపకపోయినా, వారు బాప్తిస్మం పొందినట్టు మాత్రం తెలిపాయి (మత్తయి 3:6; మార్కు 1:5; లూకా 3:21; యోహాను 3:23; 4:1). వారు బాప్తిస్మం పొందిన వాస్తవంనుండి, వారతని వర్తమానం విని మారుమనస్సు పొందారనే నిర్ణయానికి వచ్చితీరాలి. తమ పాపములను ఒప్పుకోమని యోహాను చెప్పినట్టు ఎక్కడా లేకపోయినా, వారు అలాగున చేశారు (మత్తయి 3:6).

యోహాను ప్రకటించిన బాప్తిస్మానికి ప్రభువైన యేసు లోబడ్డాడు (మత్తయి 3:13-17). బాప్తిస్మం ద్వారా క్రీస్తును తెలుసుకోవాలని యోహాను సాక్ష్యమిచ్చాడు (యోహాను 1:31). ఈ ప్రతిపాదనలలో ప్రభువు పొందిన బాప్తిస్మాన్ని గూర్చి అపొస్తలుడైన యోహాను సూచిస్తూ ఉండవచ్చు: ''నీళ్లద్వారాను రక్తముద్వారాను వచ్చినవాడు ఈయనే, అనగా యేసు క్రీస్తే. ఈయన నీళ్లతో మాత్రమేగాక నీళ్లతోను రక్తముతోను వచ్చెను''; ''సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా **ఆత్మ**యు, నీళ్లను, రక్తమును'' (1 యోహాను 5:6ఎ, 7, 8ఎ).

యోహానుకంటె ప్రభువు ఎక్కువ మంది ప్రజలను బాప్తిస్మానికి తీసికొని వచ్చియుండవచ్చు (యోహాను 3:22, 26; 4:1). ఈ జనులు బాప్తిస్మం పొందినట్టు సువార్త రచనలు చెప్పుతున్నాయి. అయితే వారు నమ్మినట్టుగాని, మారుమనస్సు పొందినట్టుగాని, ఒప్పుకున్నట్టుగాని ఏ రికార్డు లేదు. అవి ప్రత్యేకించి చెప్పబడలేదు గనుక ప్రజలు వీటిలో దేనిని చేయలేదని మనం తీర్మానానికి రావచ్చునా? తక్కినవి ప్రస్తావింపబడకుండ బాప్తిస్మమే ప్రస్తావింపబడియుండగా దాని ప్రాముఖ్యతను మనం ఎలా తగ్గించగలం?

అపొస్తలులు నీటి బాప్తిస్మం పొందారని ధైర్యంగా స్థిరపరచలేం, అయితే వారు బాప్తిస్మం పొందియుంటారని ఊహించబడుతుంది. అటు యోహాను యొక్కగాని యిటు క్రీస్తు యొక్క శిష్యులుగాని బాప్తిస్మం పొందారు (యోహాను 4:1). తన శిష్యులవ్వడానికి బాప్తిస్మం పొందిన వారిలోనుండి ప్రభువు తన అపొస్తలులను ఏర్పరచుకొన్నాడు (లూకా 6:13), తన శిష్యులవ్వడానికి బాప్తిస్మం పొందినవారిలోనుండి ఆయన మనుష్యులను ఏర్పరచుకొన్నట్టు అది సూచించియుండాలి.

## అపొస్తలుల కార్యాల్లో బాప్తిస్మం

అపొస్తలుల కార్య గ్రంథంలోని కొన్ని సంఘటనలలో మారుమనస్సు పొందినట్టుగాని, లేక ఒప్పుకున్నట్టుగాని ఏమియు చెప్పబడకయుండగా, నమ్మి బాప్తిస్మం పొందినట్టు కొందరిని గూర్చి చెప్పబడింది (ఐతియొపీయ నపుంశకుని ఒప్పుకోలు అధికార పూర్వకంగా నిలిచింది). నమ్మడం అనేది బాప్తిస్మంతో పాటు ప్రస్తావించబడింది (అపొ. 8:12; 18:8); కాని బాప్తిస్మంతో పాటు మారుమనస్సు ఒకే ఒక్కసారి ప్రస్తావించబడింది (అపొ. 2:38), ఒప్పుకోలు అనేది దానితో ప్రస్తావింపబడలేదు. ప్రజలు ఒప్పుకోవలసిందిగా చెప్పబడినట్టు అపొస్తలుల కార్యగ్రంథం ఏ

ప్రతిపాదన చేయలేదు. నమ్మడం ఒక్కటి మాత్రమే లేక బాప్తిస్మం ఒక్కటే ప్రస్తావించబడినప్పుడు, మారుమనస్సు ఒప్పుకోలనేవి తప్పక గుప్తమై ఉంటాయి. ''నమ్మి'' అని కన్పించినప్పుడు – బాప్తిస్మం గుప్తమైయుందని – లేక బాప్తిస్మం ఒక్కటే ప్రస్తావింపబడినప్పుడు ''నమ్మడం'' అనేది గుప్తమై యున్నట్టు యిది సూచించాలి.

మారుమనస్సు, ఒప్పుకోలు అనేవి లేకుండ ఒక వ్యక్తిని రక్షించలేనప్పుడు, యేసును గూర్చిన ప్రకటనకు ప్రజలు స్పందించిన ప్రతిసారి బాప్తిస్మానికి బదులుగా ఈ కార్యములు ఎందుకు ప్రస్తావింపబడలేదు? రక్షణకు బాప్తిస్మం తప్పనిసరియై ఉన్నప్పుడు, అది ఎందుకు అంత తరచుగా ప్రస్తావించబడింది, మారుమనస్సు, ఒప్పుకోలు అనేవి ఎందుకు ప్రస్తావింపబడలేదు?

అపొస్తలుల కార్య గ్రంథంలో ఈ పోలికలను చేయవచ్చు.

ఎ. క్రైస్తవేతరులు చేయాలని చెప్పబడ్డవి ఈ క్రింది విధంగా ఉన్నాయి:
   1. నమ్మి – మూడు సార్లు (అపొ. 8:37; 10:43; 16:31).
   2. మారుమనస్సు పొంది – మూడు సార్లు (అపొ. 3:19; 17:30; 26:20). మారుమనస్సు పొంది – నమ్మి – ఏమీ లేదు. మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందడం – ఒక్కసారి (అపొ. 2:38).
   3. బాప్తిస్మము పొందుడి – మూడు సార్లు (అపొ. 2:38; 10:48; 22:16). బాప్తిస్మం పొంది మారుమనస్సు పొందుడి – ఒక్కసారి (అపొ. 2:38).
   4. ఒప్పుకొని – ఏమీ లేదు.

బి. వెనువెంటనే యివ్వబడిన ప్రత్యుత్తరాలను లూకా రికార్డు చేసాడు:
   1. నమ్మారు – పన్నెండు సార్లు (అపొ. 4:4; 8:12, 13; 9:42; 11:17, 21; 13:12; 13:48; 14:1; 17:12, 34; 18:8).
   2. బాప్తిస్మము పొందారు – తొమ్మిది సార్లు (అపొ. 2:41; 8:12, 13, 38; 9:18; 16:15, 33; 18:8; 19:5).
   3. మారుమనస్సు పొందారు – లేదు.
   4. ఒప్పుకున్నారు – ఒకసారి (అపొ. 8:37; అధికారపూర్వకమైయిుందైతే, లేకుంటే ఏమీ లేదు).
   5. నమ్మి బాప్తిస్మం పొందారు మూడు సార్లు (అపొ. 8:12, 13; 18:8).
   6. మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందారు – ఏమీ లేదు.
   7. మారుమనస్సు పొందారు ఒప్పుకున్నారు – ఏమీ లేదు.

సి. సువార్తకు లోబడినవారిచేత యివ్వబడిన ప్రత్యుత్తరాలను లూకా రిపోర్టు చేస్తున్నాడు:
   1. నమ్మారు – పదమూడు సార్లు (అపొ. 2:44; 4:32; 11:17; 14:23; 15:5; 16:1, 34; 18:27; 19:2, 18; 21:20, 25; 22:19).
   2. బాప్తిస్మం పొందారు – ఒక్కసారి (అపొ. 8:16).
   3. మారుమనస్సు పొందారు – ఏమీ లేదు.
   4. ఒప్పుకున్నారు – ఏమీ లేదు.

పోల్చబడిన ఈ వాస్తవాలనుండి, అపొస్తలుల కార్యగ్రంథములో – మారుమనస్సు పొందడం, ఒప్పుకొనడం అనేవాటికంటె ఎన్నో ఎక్కువ సార్లు నమ్మడం బాప్తిస్మం పొందడమనేవి ప్రస్తావించ

బద్ధాయని రుజువౌతుంది. క్రైస్తవులుగా మార్పు చెందినవారిని గూర్చి తెలపడంలో, అపొస్తలుల కార్యగ్రంథం – వారు నమ్మి ఒప్పుకున్నారు అని ఏ లేఖన భాగమూ చెప్పలేదు.

## పౌలు ఉత్తరాల్లో బాప్తిస్మం

సంఘాలకు తాను వ్రాసిన ఎక్కువ పుస్తకాలలో పౌలు క్రొత్త నిబంధన బాప్తిస్మాన్ని ప్రస్తావించాడు (రోమా 6:3, 4; 1 కొరింథీ. 1:13–17; 12:13; గలతీ. 3:27; ఎఫెసీ. 4:5; కొలస్సీ. 2:12). బాప్తిస్మానికి స్వతసిద్ధమైన ప్రతిఫలంగా ప్రభువునకు సమర్పణతో కూడిన జీవితాలు జీవించవలసిందిగా అతడు సభ్యులను ప్రోత్సహించాడు. నూతన జీవితపు ఆరంభంతో పౌలు బాప్తిస్మాన్ని (రోమా 6:4; కొలస్సీ. 2:12, 13); అతిక్రమములు క్షమింపబడడాన్ని (కొలస్సీ. 2:13), క్రీస్తును ధరించుకొనడాన్ని (గలతీ. 3:27), విశ్వాసుల ఏకత్వాన్ని జతచేశాడు (1 కొరింథీ. 12:13; గలతీ. 3:27, 28; ఎఫెసీ. 4:1–6). పౌలు బాప్తిస్మాన్ని ప్రస్తావించాడు కాని వీటితో సంబంధం కలిగియున్నట్టు విశ్వాసం, మారుమనస్సు, లేక ఒప్పుకోలు అనేవాటిని గూర్చి ఏమియు చెప్పలేదు. యితర లేఖన భాగాల్లో బాప్తిస్మాన్ని గూర్చి అతడు సూచింపవచ్చు (ఎఫెసీ. 5:26; తీతు 3:5).

## పేతురు రచనలలో బాప్తిస్మం

పేతురు నమ్మికను నాలుగు సార్లు ప్రస్తావించాడు (1 పేతురు 1:8, 21; 2:6, 7), విశ్వాసాన్ని ఏడు సార్లు ప్రస్తావించాడు (1 పేతురు 1:5, 7, 9, 21; 5:9; 2 పేతురు 1:1, 5) అయితే రక్షణకు సంబంధించి మాత్రం ఒక్కసారే సూచించాడు (1పేతురు 1:9). ఒకసారి మారుమనస్సును గూర్చి మాట్లాడాడు (2 పేతురు 3:9), అందరు మారుమనస్సు పొందాలని దేవుడు కోరుతున్నట్టు అతడు తెలిపాడు. ఒప్పుకోలును అతడు ఎన్నడూ ప్రస్తావించలేదు.

నోవహును అతని యింటివారును విడిపింపబడడాన్ని మన రక్షణతో అతడు పోల్చాడు:

> ... దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారియొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటిద్వారా రక్షణపొందిరి. దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసు క్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే (1 పేతురు 3:20, 21).

## సంగ్రహం

బాప్తిస్మము మొదట యోహానుచేత, తరువాత ప్రభువైన యేసుచేత, అటు తరువాత అపొస్తలులచేత ఆ తరువాత సంఘంచేత ప్రకటింపబడింది. క్రీస్తు సిలువపై మరణించిన తరువాత సువార్త బోధింపబడి ప్రభువైన యేసునందు విశ్వాసముంచి, తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది, దేవునితో నూతన బాంధవ్యాన్ని, నూతన జీవితాన్ని వెదకుతున్నవారికి బాప్తిస్మమియ్యబడింది. బాప్తిస్మం పొందే సమయంలో క్రీస్తు రక్తం ద్వారా దేవునితో ఉన్న తప్పు బాంధవ్యం ఒప్పుగా చేయబడింది. ఆ సమయంలోనే నూతన జీవితం ఆరంభింపబడుతుంది.